ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.05.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా 103 ఆధునీకరించిన రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం ప్రారంభిస్తారు.
2. ఆపరేషన్ సిందూర్ కి సంబంధించి భారత దౌత్య చర్యలో భాగంగా ఏర్పాటు చేసిన అఖిలపక్ష ప్రతినిధి బృందాల విదేశీ పర్యటన ప్రారంభమయింది.
3. మావోయిజం ముప్పును నిర్మూలించి, శాంతి, ప్రగతి తో కూడిన జీవితాన్ని ప్రజలకందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి మోదీ అన్నారు.
4. దేశంలో నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది ముందుగానే ప్రవేశిస్తున్నాయని వాతావరణ విభాగం తెలిపింది.
5. ఐపీఎల్ క్రికెట్‌లో నిన్న రాత్రి ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్‌ను 59 పరుగుల తేడాతో ఓడించి ప్లేఆఫ్‌లో స్థానం సంపాదించింది. ఈ రోజు గుజరాత్ టైటాన్స్ - లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది.

....................................................

**AMRITH BHARAT**

అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద ఆధునీకరించిన తెలంగాణాలో బేగంపేట, కరీంనగర్, వరంగల్ తో పాటు 103 రైల్వే స్టేషన్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం ప్రారంభిస్తారు.ఈ రోజు ప్రధానమంత్రి రాజస్థాన్ లో బికనీర్ ను సందర్శించి దేశ్‌నోక్ రైల్వే

స్టేషన్‌ను, బికనీర్-ముంబై ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిస్తారు. ఆ తర్వాత,బికనేర్ లో 26 వేల కోట్ల రూపాయల విలువచేసే ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. రైల్వేలు, రోడ్డు మార్గాలు, విద్యుత్, నీరు, నూతన పునర్వినియోగ ఇంధన రంగాల్లో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. మనదేశంలోని 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 86 జిల్లాల్లో రూ.1,100 కోట్లకు పైగా ఖర్చుతో ఆధునికరించిన 103 అమృత్ స్టేషన్లను ప్రధానమంత్రి వర్చువల్‌గా ప్రారంభిస్తారు.

**NSD**

## TELANGANA- ALL WOMEN STATION ( TAKE SUITABLY WITH PM-AMRIT STATIONS)

అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకంలో భాగంగా తెలంగాణలో ఆధునీకరించిన మూడు రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం వర్చువల్‌గా ప్రారంభిస్తారు. దక్షిణ-మధ్య రైల్వే లో మొట్టమొదటి పూర్తి మహిళ సిబ్బందితో నిర్వహించే రైల్వే స్టేషన్ అయిన బేగంపేట, కరీంనగర్ వరంగల్ స్టేషన్లు ఉన్నాయి. ప్రయాణీకులకు ఆధునిక సౌకర్యాలతో పాటు స్థానిక సంస్కృతి , వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఒక్కొక్కటి 25 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆదునీకరించారు.. తెలంగాణలోని మూడు అమృత్ భారత్ స్టేషన్లు - బేగంపేట, వరంగల్ , కరీంనగర్ - ప్రజలకు అంకితం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు.

**NSD**

## ASWINI

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఎంపిక చేసిన1300 రైల్వే స్టేషన్లలో తొలి విడత103 అమృత్ స్టేషన్లను ఈరోజు రాజస్థాన్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభిస్తారని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. దేశ్నోక్ అమృత్ స్టేషన్‌ను సందర్శించిన సందర్భంగా కేంద్ర మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, స్థానిక సాంస్కృతిక వారసత్వంతో దేశ్నోక్ స్టేషన్‌ను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. రాగల ఎనిమిది నెలల్లో మరో 100 అమృత్ స్టేషన్లు

సిద్ధంగా ఉంటాయని 2027 నాటికి మరో 500 స్టేషన్ల ఆధునికీకరణ పూర్తవుతుందని వైష్ణవ్ తెలిపారు.

**BYTE - ASWINI**

**NSD**

**NAXALISM**

వచ్చే సంవత్సరం మార్చి 31 కల్లా నక్సలిజాన్ని నిర్మూలించడానికి మోది ప్రభుత్వం కృతనిశ్చయంతో వుందని హోంమంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. నారాయణ్ పూర్ లో జరిగిన ఎదురు కాల్పుల్లో 27 మంది మావోయిస్టులు చనిపోయారని, వీరిలో సిపిఐ మావోయిస్టు అగ్రనేత, ఇతర నేతలు ఉన్నారని సామాజిక మాధ్యమంలో అమిత్ షా పేర్కొన్నారు. మన దేశంలో గత మూడు దశాబ్దాల కాలంలో ప్రధాన కార్యదర్శి స్థాయి నాయకుడు హతం కావడం ఇదే మొదటిసారని షా అన్నారు. ఈ గాలింపు చర్యలు చేపట్టిన భద్రతా బలగాలను హోంమంత్రి అభినందించారు. బ్లాక్ ఫారెస్ట్ పోలీసు చర్య ముగిశాక ఛత్తీస్ గడ్, తెలంగాణ, మహారాష్ట్రలో 54 మంది నక్సల్స్ అరెస్టు అయ్యారని, 84 మంది లొంగిపోయారని హోంమంత్రి వివరించారు. నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, ప్రగతి తో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి అన్నారు.

**NSD**

**EVE. IMD WEATHER**

దేశంలో నైరుతి రుతుపవనాలు ఈ సంవత్సరం కాస్త ముందుగానే ప్రవేశిస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు మూడు, నాలుగు రోజుల్లో కేరళలోకి రుతుపవనాలు ప్రవేశించేందుకు అనుకూల వాతావరణం ఏర్పడిందని ఐ.ఎమ్.డి శాస్త్రవేత్త నరేష్ కుమార్ తెలిపారు.

**Byte- NARESHKUMAR**

మహారాష్ట్ర, కేరళ, గోవా, తీరప్రాంత కర్ణాటకలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి, రాబోయే ఐదు నుండి ఆరు రోజులు ఇలాంటి పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ అంచనావేసింది. పంజాబ్, హర్యానా, చండీగఢ్ , తూర్పు రాజస్థాన్‌లలో రేపటి వరకు వేడిగాలులు వీచే అవకాశం ఉందని అంచనావేసింది. తెలంగాణాలో నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, మెదక్, మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల తదితర అనేక జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణ శాఖ సూచించింది.

**NSD**

## GOA VICE PRESIDENT

గోవాలోని మోర్ముగావ్‌లో కీలక ప్రాజెక్టులను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ భారతదేశం ఆర్థిక వ్యవస్థ లో నౌకానిర్మాణం కీలక పాత్ర పోసిస్తుందన్నారు. దేశ భద్రతలో భారత సాయుధ దళాలు , తీరా ప్రాంత దళాల పనీతిరుని ప్రముఖంగా ప్రస్తావించారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన దాడి తర్వాత మురిద్కే , బహవల్పూర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మన దేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ను ఉపరాష్ట్రపతి ప్రశంసించారు. భారత తీరప్రాంత గార్డుల అచంచల అంకితభావం, ధైర్యాన్ని ధన్కడ్ కొనియాడారు. తీవ్ర తుఫానుల సమయంలో తీరప్రాంత ప్రజలకు వారు అందిస్తున్న సహకారం మరణాలు సంభవించకుండా నివారించడంలో తీర ప్రాంత దళాల పాత్రను ధన్కడ్ ప్రశంసించారు.

**NSD**

## PAKISTHAN KHUZDAR INCIDENT

పాకిస్తాన్‌లో, బలూచిస్తాన్ ప్రాంతంలోని ఖుజ్దార్ పట్టణంలో నిన్న ఒక స్కూల్ బస్సుపై జరిగిన బాంబు దాడిలో నలుగురు పిల్లలు సహా ఆరుగురు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. ఆర్మీ పబ్లిక్ స్కూలుకి చెందిన బస్సు పిల్లలను తీసుకువెళుతున్న సమయంలో దాడి జరిగిందని, బస్సులో దాదాపు 40 మంది పాఠశాల పిల్లలు ఉన్నారని స్థానిక మీడియా

తెలిపింది. ఈ సంఘటనకు ఇప్పటివరకు ఏ గ్రూపు బాధ్యత వహించలేదు. బలూచిస్తాన్ లో చాలా కాలంగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

**NSD**

## JAISANKAR DENMARK

కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్  నిన్న కోపెన్‌హాగన్ లో డెన్మార్క్ పరిశ్రమ, వ్యాపారం, ఆర్థిక వ్యవహారాల మంత్రి మోర్టెన్ బోడ్స్కోవ్‌ను కలిశారు. ఇరుదేశాలమధ్య సంబంధాల బలోపేతంలో పరస్పర సహకారంపై వారు చర్చించారు. అనంతరం విదేశాంగ మంత్రి డెన్మార్క్ స్పీకర్ సోరెన్ గేడ్‌ను కలిశారు. భారతదేశం-డెన్మార్క్ మధ్య  సంబంధాల బలోపేతంతో పాటు, ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి  ఆయన సంఘీభావాన్ని డాక్టర్ జైశంకర్ సామాజిక మాధ్యమంలో ప్రశంసించారు .

**NSD**

## NT ALL PARTY DELIGATIONS VISIT

ఆపరేషన్ సింధూర్ కి సంబంధించి భారత దౌత్య చర్యలో భాగంగా ఏర్పాటు చేసిన అఖిలపక్ష ప్రతినిధి బృందాల విదేశీ పర్యటన నిన్న ప్రారంభమయింది. సీమాంతర ఉగ్రవాదానికి పాకిస్థాన్ అందిస్తోన్న ప్రోత్సాహాన్ని అంతర్జాతీయ వేదికలపై బహిర్గతం చేసేందుకు భారతదేశం తన దౌత్యపర ప్రచారాన్ని ప్రారంభించింది. నిన్న తొమ్మిది దేశాలకు రెండు అఖిలపక్ష ప్రతినిధులు బయలుదేరారు. ఆపరేషన్ సిందూర్‌పై భారతదేశం దౌత్యపరమైన ప్రచారంలో భాగంగా JDU MP సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలోని అఖిలపక్ష ప్రతినిధి బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్  సింగపూర్‌లలో ఐదు దేశాల పర్యటనకు బయలుదేరింది. శివసేన MP శ్రీకాంత్ షిండే నేతృత్వంలోని మరో ప్రతినిధి బృందం UAE, లైబీరియా, కాంగో, సియెర్రా లియోన్‌లలో పర్యటించి, ఇస్లామాబాద్ ఉగ్రవాదాన్ని ఎలా ప్రోత్సహించిందో తెల్పడండంతో పాటు..ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనే విషయంలో భారత్ లో

ఉన్న జాతీయ ఏకాభిప్రాయం కృత నిశ్చయం గురించి వారు తెలియజేస్తారు. అలాగే ఉగ్రవాదం పట్ల జీరో టోలరెన్స్ అనుసరించాలన్న సందేశాన్ని ప్రపంచానికి వారు అందిస్తారు.

**S/B- సంజయ్ ఝా**

**NSD**

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తావిభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

## IPL

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ముంబై ఇండియన్స్ నిన్న రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను 59 పరుగుల తేడాతో ఓడించి ప్లేఆఫ్‌లో స్థానం సంపాదించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 180 పరుగులు చేయగా ఢిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లలో కేవలం 121 పరుగులకే ఆలౌట్ అయింది. కాగా ఈ రోజు రాత్రి 7 గంటల 30 నిమిషాలకు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో తలపడుతుంది.

**NSD**

## SQUASH - IRISH OPEN

స్క్వాష్‌లో, భారతదేశానికి చెందిన ఆకాంక్ష సలుంఖే ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో జరిగే ఐరిష్ ఓపెన్ 2025 క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. ఈ రోజు రాత్రి 11 గంటలకు నార్వేకు చెందిన మాడెలైన్ హైలాండ్‌తో తలపడతారు. అంతకుముందు నిన్న రాత్రి జరిగిన ప్రీ-క్వార్టర్ ఫైనల్‌లో, ఆకాంక్ష ఎనిమిదో సీడ్, ఫ్రాన్స్ కు చెందిన ఎనోరా విల్లార్డ్ పై 11-9, 11-9, 11-9 తేడాతో విజయం సాధించారు.

**NSD**

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 25వ తేదీ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 122వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**PARAS:MS MP-I 22.05.2025**

**MORN. PM- AMRIT STATIONS**

Prime Minister Narendra Modi will visit Bikaner in Rajasthan today from where he will lay the foundation stone, inaugurate and dedicate to the nation multiple development projects worth over 26 thousand crore rupees. The Projects include Railways, Roadways, Power, Water and New and Renewable Energy sectors. During his visit, the Prime Minister will also inaugurate 103 redeveloped Amrit Stations in 86 districts across 18 States and Union Territories. After reaching Deshnoke, Mr. Modi will first visit Karni Mata temple for darshan. After that, the Prime Minister will inaugurate the redeveloped Deshnoke Amrit Station under Amrit Bharat Station Scheme and also flag-off Bikaner-Mumbai express train. The Prime Minister will also address a public function in Palana of Bikaner.

Deshnoke Station in Rajasthan in included in the eight stations which are to be

inaugurated by the Prime Minister. The other seven Amrit Stations in the State are Bundi, Mandalgarh, Gogameri, Govindgarh, Mandawar-Mahuwa Road, Fatehpur Shekhawati and Rajgarh. The Deshnoke railway station, serving pilgrims and tourists visiting the Karni Mata Temple among others, is inspired with temple architecture and arch and column theme.

Minister of Railways Ashwini Vaishnaw said that out of over 1300 railway stations identified for redevelopment under Amrit Bharat Station Scheme, the first batch of 103 Amrit Stations will be inaugurated by Prime Minister Narendra Modi from the land of Rajasthan. Interacting with media persons during his visit to the redeveloped Deshnoke Amrit Station at Bikaner yesterday, the Union Minister said that Deshnoke Station has been developed incorporating local cultural heritage and architecture of the area. Mr Vaishnaw said that after this first batch, another 100 Amrit Stations will be ready in the coming eight months and by 2027, redevelopment of about 500 such stations will be completed.

**(S/B- ASHWINI VAISHNAW TAKE FROM THE LINK/ HINDI BYTE ALSO IN NSD GROUP)**

**(https://x.com/airnewsalerts/status/1925226797870059804?t=Pr7PizW6n6414_zTxJCrKQ&s=08)**

Our correspondent reports that one of the significant features of the Amrit Bharat Station Scheme is that the designs of redeveloped station buildings are inspired by local culture, heritage and architecture. More from our correspondent:

**(V/C- ANAND KUMAR IN GNR MAIL)**

***All these Stations have been developed at a cost of over eleven hundred crore rupees under the Amrit Bharat Station Scheme. Out of these Amrit Stations, 19 are located in Uttar Pradesh, 18 in Gujarat, 15 in Maharashtra, 9 in Tamil Nadu, Six in Madhya Pradesh and five each in Chhattisgarh and Karnataka.The redeveloped Amrit stations across India integrate modern infrastructure with cultural heritage, passenger-centric amenities including those for Divyangjan and sustainable practices to enhance the travel experience. Under the scheme, the goal is to make stations***

***cleaner, more comfortable, and easier to use.***

***Anand Kumar for Akashvani News, Bikaner.***

**<><><>ANAND/MAIL/0302 HRS**

**PARAS:ABHISHEK MP-I 22.05.2025**

**TELANGANA- ALL WOMEN STATION ( TAKE SUITABLY WITH PM- AMRIT STATIONS)**

Prime Minister Narendra Modi will be virtually inaugurating three railway stations across Telangana, including an all-women-operated railway station in Begumpet this morning. Begumpet, the first all-women-operated railway station in the South-Central Railway (SCR), besides Karimnagar and Warangal stations, has been re-developed at an estimated cost of 25 crore rupees each with modern passenger amenities and reflecting the local culture and heritage. Union Minister for Coal and Mines, G.Kishan Reddy said, the three Amrit Bharat Stations in Telangana - Begumpet, Warangal and karimnagar - are all set to be dedicated to the public.

**M S LAKSHMI/HYDERABAD/ MAIL 0627 HRS**

**PARAS NP-I 21.05.2025**

**REV NT ALL PARTY DELEGATION VISIT**

India has launched its aggressive global campaign to further expose Pakistan-sponsored terrorism with two all party delegations leaving for nine nations today. An all-party delegation led by JD(U) MP Sanjay Kumar Jha left for five nation tour of Indonesia, Malaysia, South Korea, Japan and Singapore as part of India's diplomatic outreach on Operation Sindoor. Another delegation led by Shiv Sena MP Shrikant Shinde **also embarked** on a visit to UAE, Liberia, Congo and Sierra Leone to affirm New Delhi's resolve on combating terrorism in all its forms. **The delegations will carry India's strong message of zero tolerance against terrorism and apprise about**

**Operation Sindoor.**

Talking to the media before the departure of his delegation, Mr. Sanjay Jha said terrorism is a part of Pakistan's state policy, and they will tell the world how Islamabad has been sponsoring terrorism.

**(S/B- SANJAY JHA)**

<<https://x.com/AHindinews/status/1925053246525034975>>

Our correspondent reports that seven multi-party delegations have been set up to reach out to the international community on Pakistan's nefarious designs and India's successful anti-terror operation. **Foreign Secretary Vikram Misri will brief the delegations tomorrow ahead of their visits abroad. The group, led by BJP MP Baijayant Panda, will visit Saudi Arabia, Bahrain, Kuwait, and Algeria. This delegation will include Veteran leader Ghulam Nabi Azad, BJP MP Nishikant Dubey and AIMIM MP Asaduddin Owaisi. The delegation led by BJP MP Ravi Shankar Prasad, will visit the UK, France, Germany, the EU, Italy, and Denmark. The delegation includes, Congress MP Dr Amar Singh, Shiv Sena (UBT) MP Priyanka Chaturvedi and former Union Minister M J Akbar. The delegation, led by Congress MP Shashi Tharoor, will visit the US, Panama, Guyana, Brazil, and Colombia. The delegation, led by DMK MP Kanimozhi Karunanidhi, will visit Spain, Greece, Slovenia, Latvia, and Russia. It includes National Conference MP Mian Altaf Ahmed, Samajawadi party MP Rajeev Rai and RJD MP Prem Chand Gupta. The seventh group led by NCP (SCP) MP Supriya Sule, will visit Egypt, Qatar, Ethiopia, and South Africa. This delegation also includes BJP's Rajiv Pratap Rudy and Anurag Singh Thakur, former Union Minister V Muraleedharan as well as Congress MP Manish Tewari.**

**<> DIWAKER/SUPARNA/2227 HRS**

**SANJIO :: MADHVI EP-I 21-05-2025**

**GOA VICE PRESIDENT**

Vice President Dhankhar today inaugurated Key Projects at Mormugao in Goa and stressed the importance of enforcing a rules-based order at sea amidst evolving geopolitical challenges. The Vice President, addressing a gathering on this occasion at Mormugao Port, advocated for India to become a leader in shipbuilding to meet the increasing demands of its growing economy. He praised Indian Armed Forces and Coast Guard for their roles in recent conflict and overall security of the country. The Vice President also lauded 'Operation Sindoor' as a decisive response to terrorism, noting India's precise targeting of terrorist bases in Muridke and Bahawalpur following an attack in Pahalgam on April 22. He asserted that the operation sent a clear global message that terrorism will not go unpunished.

Mr Dhankhar praised the Indian Coast Guard for their unwavering dedication, courage, and service. He lauded their critical role in ensuring zero mortality during severe cyclones, highlighting their immense contribution to coastal communities. Acknowledging the challenging nature of their work, he noted that while formal recognition may be delayed or absent, the gratitude of coastal populations speaks volumes. He emphasized the Coast Guard's role as both a strategic force and a guardian of marine ecology.

He emphasized that these developments signify India's rise as a global economic and maritime power committed to peace, sustainability, and development.

**<<<>>> MAHESH CHOPADE/PANAJI/MAIL/2050 HRS**

**PARAS MP II 22.05.25**

**MORN. JAISHANKAR - DENMARK**

External Affairs Minister Dr S Jaishankar met Denmark's Minister for Industry, Business and Financial Affairs Morten Bodskov in Copenhagen yesterday. They discussed deepening existing areas of cooperation and

exploring new possibilities.

The External Affairs Minister also met Denmark's Speaker Søren Gade. In a social media post, Dr Jaishankar appreciated his solidarity as India resolutely combats terrorism and valued his sustained support for building India-Denmark relations.

<><>cb/ Suparna/0354 hrs

**SANJIO EP-II 21-05-2025**

**REV. PAKISTAN KHUZDAR INCIDENT**

In Pakistan, at least **six** people, including **four** children, have been killed and many others injured in a bomb attack on a school bus in Khuzdar town in Balochistan region today. **The bus driver and his assistant also lost their lives in the attack. The bus was headed to a military-run school at the time of the attack.** Local media reported that the bus was carrying around 40 schoolchildren when it exploded just outside the remote town of Khuzdar. No group has claimed responsibility for the incident so far.

**Balochistan has long been the site of tensions, with residents accusing the Pakistani government of discrimination and exploitation. Bordering Afghanistan and Iran, the province has experienced separatist movements for decades. The security situation has deteriorated further this year, following the formation of a unified armed front by several Baloch separatist groups.**

**<><><> NET/GK/2007 HRS**

**SANJIO EP I**

**21.5.25**

**REV. EVE. IMD WEATHER with Byte**

The Southwest Monsoon is likely to arrive early this year, with the India Meteorological Department (IMD) forecasting monsoon onset over Kerala during the next 3 to 4 days. India Meteorological Department (IMD) has said that conditions are favourable for the monsoon onset over Kerala five days ahead of its usual date of 1st of next month. Talking exclusively to Akashvani News, IMD Scientist Naresh Kumar said that the southwest monsoon is now expected to hit Kerala within the next 3 to 4 days and is likely to advance into parts of Bengal and the Northeast shortly afterwards.

**(Byte-https://x.com/ANI/status/1925126035294896554?t=ib1SvE6eqLCYVG4ufX1UPw&s=08)**

**Meanwhile, the national capital region witnessed heavy showers with hail reported over some areas this evening bringing respite from heat for Delhiites. Dustorm with strong winds was also seen in most areas of the city and suburbs.** Maharashtra, Kerala, Goa, and Coastal Karnataka also continue to witness heavy rainfall, with similar conditions forecast for the next five to six days. The weather department has issued a red alert for heatwave to severe heatwave conditions over Rajasthan for the next three days. Heatwave conditions are also expected over Punjab, Haryana, Chandigarh, and East Rajasthan until the 23rd of this month.

**<><>PALLAVI/2035 HRS**

**PARAS NP-II 21-05-2025**

**IPL - CRICKET**

In IPL T 20 Cricket, Mumbai Indians became the fourth and final team to storm into the playoffs beating Delhi Capitals by 59 runs at the Wankhede Stadium in Mumbai tonight. With this, Delhi Capitals' journey at IPL 2025 came to an end. After being invited to bat first, hosts Mumbai scored 180 for 5 in stipulated 20 overs. Suryakumar Yadav remained unbeaten with 73 off 43 balls. For Delhi, Mukesh Kumar bagged highest 2 wickets. In response to this, Delhi's batting line up collapsed in front of Mumbai's bowling attack. The

visitors got bundled out on just 121 runs in 18.2 overs. Sameer Rizvi scored highest 39 runs. For Mumbai, Mitchell Santner and Jasprit Bumrah each bagged 3 wickets. Suryakumar Yadav was adjudged Player of the Match for his unbeaten knock.

Tomorrow, hosts Gujarat Titans will lock horns with Lucknow Super Giants at the Narendra Modi Stadium in Ahmedabad. The match will begin at 07:30 PM. <><><>

**CHIRAG/CRICBUZZ/2351 HRS**

**PARAS MP-II 22.05.2025**

**SQUASH - IRISH OPEN**

In Squash, India's Akanksha Salunkhe has advanced to the quarterfinals of the Irish Open 2025 in Dublin, Ireland. She will take on Madeleine Hylland of Norway tonight at 11 PM. Earlier in the pre-quarterfinal last night, Akanksha defeated the eight seed, Énora Villard of France, 11-9, 11-9, 11-9.

**<><><> VISHNU/PSA SQUASH TOUR/0511 HRS**